## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**ఏఈవో బుద్ది శ్రీనివాస్**

**కొమురవెల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవాలయం ఏఈవో బుద్ది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాలయంలో తమ సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ రోజు రోజుకు వాతావరణం కాలుష్యం అవుతుండడంతో ప్రజలు అనారోగ్యాలకు గురౌతున్నారని, కాలుష్యం నివారించాలంటే మొక్కలు పెంచడం ఒక్కటే మార్గం అన్నారు. వచ్చే తరాలు ఆరోగ్యంగా బతకాలంటే ప్రస్తుతం ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటి దాని సంరక్షించుకోవాలన్నారు. లేకుండా రానున్న రోజుల్లో సహజంగా లభించే ఆక్సిజన్ కొన్నుకోవాల్సిన ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సురేందర్, శ్రీరాములు, పర్యవేక్షకులు విజయభాస్కర్‌రావు, ఏఈ సతీష్, తదితరులు ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**హుస్నాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపాలిటీలో అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు బిఎస్‌పినాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ హుస్నాబాద్‌లో కొద్ది రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపి ంచారు. హుస్నాబాద్‌లో ఎటాంలి అనుమతులు తీసుకోకుండా, సెట్ బ్యాక్ లేకుండా బిజెపి పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు అక్రమంగా జి ప్లస్ వన్ బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నారని కమిషనర్‌కు విన్నవించిన పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ కమిషనర్‌తో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, సీనియర్ నాయకులు రవిందర్, వేల్పుల రాజు, ఉమేష్, లింగంతో పాటు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున కలెక్టర్ రాహుల్ రాజ్

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 12ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం అని, ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలపై ప్రజల నుండి 212 అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజవాణి నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలని సూచించారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకోసం 10, ధరణి భూ సమస్యలపై 63, పింఛన్ల కొరకు 35, రుణమాఫీ కొరకు 16, ఉపాధి కోసం కొరకు 5, ఇతర సమస్యలపై 83 అర్జీలను వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-అధికారులకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశం**



ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే ధరఖాస్తులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలు అందచేసిన 86 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో 56, సర్వేల్యాండ్ రికార్డులు 2, డిఆర్‌డిఓ 4, ఎంప్లాయిమెంట్, వ్యవసాయ శాఖ 9, మిషన్ భగీరథ 1, పంచాయితీ రాజ్ 3, మున్సిపాలిటీ 6, శిశుసంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ, యువజన సంక్షేమ శాఖాలకు సంబంధించిన ఒకొక్క ధరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిపిఓ సాయిబాబా, అధికారులు బాలశౌరి, డాక్టర్ గాయత్రి, జ్యోతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలసి అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను నేరుగా వివరించేందుకు ప్రజలు వస్తుంటారని వారు ఇచ్చిన అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ న్యాయం జరిగేలా చూడాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించడంతోపాటు ఎన్ని సమస్యలు పరిష్కరించారనే విషయంపై నివేదికలు అందించాలన్నారు. అర్జిదారులకు ప్రజావాణిపై నమ్మకం పెరిగిందని క్రమంగా అర్జీదారుల సంఖ్య పెరుగుతున్నందున అధికారులు మరంత ఉత్సాహంతో పని చేయాలన్నారు. భూ సంబందిత, ఆసరా ఫించన్లులతోపాటు ఇతర అర్జిలతో మొత్తం 37 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో నాగరాజమ్మ, డిఆర్‌డిఎ పిడి జగదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు, కలెక్టర్ ఏవో అబ్దుల్ రహ్మాన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

### ప్రజావాణిలో 3 దరఖాస్తులు




ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఈశ్వర్ రాణి

**చౌటకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 3 ధరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఈశ్వర్‌రాణి తెలిపారు. ధరఖాస్థులను సంబధింత అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని తహసీల్దార్ ఈశ్వర్ రాణి పేర్కొన్నారు.

### నేడు గజ్వేల్ బంద్

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం హైందవ సోదరుల ఆధ్వర్యంలో గజ్వేల్ బంద్‌కు పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న విద్యాసంస్థలతో పాటు వర్తక వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేయనున్నట్లు వారు తెలిపారు. ఉదయం 9 గంటలకు అంగడిపేట హనుమాన్ దేవాలయం నుండి కోర్టు వరకు ర్యాలీ కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని హైందవ సోదరులు పెద్దఎత్తున పాల్గొని హిందూ ఐక్యత ర్యాలీని, గజ్వేల్ బంద్‌ను విజయవంతం చేయగలరని కోరారు.

### విద్యా కమిటీ మాజీ చైర్మన్ చౌరిగారి నర్సింలు మృతి

**కొల్చారం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** విద్యా కమిటీ మాజీచైర్మన్, మాజీ వార్డు సభ్యులు చౌరిగారి నర్సింలు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతితో కొల్చారంలో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. అందరితో కలుపుగోలుగా ఉండే నర్సింలు ఇక లేడన్న వార్తను స్థానికులు జీర్ణించుకో లేకపోతున్నారు. నర్సింలు పార్థీవ దేహం వద్ద వివిధ పార్టీల నేతలు, స్థానికులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. సోమవారం సాయంత్రం నర్సింలు అంత్యక్రియలు స్థానిక స్మశాన వాటికలో ముగిశాయి. మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నాం

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రజావాణిలో సోమవారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, వాటి తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల యొక్క ఎస్ఐ, సీఐలతో ఫోన్‌లో మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలుచేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందిని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరస్తున్నామని తెలియజేశారు.



ప్రజల నుండి ఆర్జీలను స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

### మహిళల భద్రత కోసమే షీ టీమ్స్..

మహిళల భద్రత కోసమే షీ టీమ్స్ అని, వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ జిల్లా షీటీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీడీ కార్మికులు, బాలురకు అవగాహ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ ఏఎస్ఐ రుక్సానా, షీ టీమ్స్ కానిస్టేబుళ్లు విజయ్, ప్రమీలలు మాట్లాడుతూ బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, యాంటీ ర్యాగింగ్, ఆత్మహత్యలు, సైబర్ క్రైమ్స్, టీసేఫ్ అప్లికేషన్, బాలికల అక్రమ రవాణాపైన అవగాహన కల్పించారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు గానీ, తెలిసిన వ్యక్తులు గానీ ఆకతాయి చేష్టలు చేస్తే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100, షీ టీమ్స్ మెదక్ జిల్లా నెంబర్ 8712657963 లో సంప్రదించాలని లేదా వాట్సాప్ మేసేజ్ చేయాలని అన్నారు. ఒకవేళ సైబర్ హరాస్‌మెంట్‌కు గురైన సమయంలో సైబర్ క్రైమ్‌కు లేదా తక్షణమే డయల్ 1930 లేదా డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ నందు సంప్రందించాలని తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్**

**జగదేవ్‌పూర్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** భూ సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సోమవారం రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో నాలుగు ప్రాజెక్టులను నిర్మించిందని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు సంబంధించిన సమస్యలను కొన్ని ఉన్నప్పటికీ వాటిని అధికారులు పరిష్కరించడంలేదని ఆరోపించారు. తహసీల్దార్ పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించకుండా కలెక్టరేట్‌కు వెళ్లాలని రైతులకు సూచించడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో సమస్యలను పరిష్కరించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రాజెక్టు కింద లింక్ కాలువల్లో భూములు కోల్పోయిన చాలామంది రైతులు రికార్డులు లేక పట్టాలు పొందక తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. కొంతమంది రైతులు రెండు మూడు సంవత్సరాల నుండి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా దరఖాస్తుల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ధరణి పేరుతో రెవెన్యూ అధికారులు దగాకోర్ చేస్తున్నారని విమర్శించారు. తీగుల్ గ్రామానికి చెందిన 22 మంది రైతులు కాళేశ్వరం కాలువలో భూములు కోల్పోతే ఇప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదని, పలుమార్లు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్ళినా రైతులను పట్టించుకోలేదని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి భూసమస్యలను పరిష్కరించాలన్నారు. సిపిఐ ఎప్పుడూ రైతుల పక్షాన ఉండి ప్రశ్నించే పార్టీ అని, సిపిఐతోనే ప్రజల సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. అనంతరం తహసీల్దార్ కృష్ణమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు బట్టు దయానంద్‌రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు బిక్షపతి, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, రైతులు రాజేశం, కృష్ణ, రాములు, రామచంద్రం, ఎల్లారెడ్డి, లింగం, బిక్షపతి, ఎల్లయ్య, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు, రైతులు

## రేషన్ బియ్యం పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**గజ్వేల్, ఆగస్టు 12 (ప్రభాతవార్త):** ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రేషన్ బియ్యంను స్వాధీనం చేసకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మోహినిగడ్డ తండాకు చెందిన బుక్య నితిన్ సోమవారం టిఎస్07 యుకె4638 నెంబర్ గల తన ఆటోలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యంను అక్రమంగా తరలిస్తుండగా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లి చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, ఇసుక నిల్వ చేసినా చట్ట ప్రకారం కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

గ్రామాల్లో, పట్టణాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.



పట్టుకున్న రేషన్ బియ్యం చూపుతున్న పోలీసులు

## గోదాములో గోల్‌మాల్..!!

- తూకం వేయకుండానే బియ్యం సరఫరా
- నష్టపోతున్న డీలర్లు
- సొమ్ము చేసుకుంటున్న అధికారులు



పెద్దశంకరంపేటలోని పౌర సరఫరాల శాఖ గోదాం

**పెద్దశంకరంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ప్రజాపంపిణీ వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మండల స్థాయి నిల్వ కేంద్రం (ఎంఎల్ఎస్)లో సీసీ కెమెరాల ఏర్పాటుతో అక్రమాలకు చెక్‌పడుతుందని భావించారు. కానీ పెద్దశంకరంపేటలోని ఎంఎల్ఎస్ పాయింట్‌లో నిఘా వ్యవస్థ మూన్నాళ్ల ముచ్చటగా మారింది. ఫలితంగా రేషన్ దుకాణాలకు సరఫరా అవుతున్న బియ్యంలో వ్యత్యాసం ఉంటుంది. ఇలా మిగిలిన బియ్యాన్ని గోదాం ఇన్‌ఛార్జి బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్న ఆరోపణలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే పెద్దశంకరంపేటలోని పౌర సరఫరాల గోదాం నుండి అల్లాదుర్గం, రేగోడ్, పెద్దశంకరంపేట మండలాల రేషన్‌షాపులకు, ప్రభుత్వపాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా అవుతున్నాయి. ఈ బియ్యాన్ని తూకం వేసి ఇవ్వాల్సి ఉండగా నేరుగా 50 కిలోల లెక్కన బియ్యం బస్తాలను డీలర్లకు సరఫరా చేస్తున్నారు. ఇలా సరఫరా చేసిన బియ్య బస్తాలలో 2-3 కిలోల వరకు తరుగు వస్తుందని డీలర్లు ఆరోపిస్తున్నారు.

ఒక్కోసారి బస్తాలకు రంధ్రాలు పడితే 5 కిలోల వరకూ తరుగు ఉంటుందని డీలర్లు వాపో తున్నారు. ఈ లెక్కన ప్రతి నెల గోదాంలో క్విం టాళ్ల కొద్ది బియ్యం మిగిలిపోతున్నాయి. అదే విధంగా కొంతమంది డీలర్లు మిగులుబాటు బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్‌లోనే అమ్ముకుంటున్నారు. ఈ విధంగా ప్రతి నెల మిగిలిన క్వింటాళ్ల కొద్ది బియ్యాన్ని సదరు గోదాం ఇన్‌చార్జి బ్లాక్‌మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ తతంగంలో ఉన్నతాధికారుల పాత్ర ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎంఎల్ఎస్ పాయింట్‌లోనే వే బ్రిడ్జి ఏర్పాటు చేయాలని డీలర్లు కోరుతున్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి, అధికారులు

### ఓపెన్ స్కూల్ ఒక వరం

**-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** చదువు మధ్యలో ఆపేసిన వారికి ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 22425 విద్యా సంవత్సరంకు సంబంధించి ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్‌కు సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ సమాజంలో వివిధ కారణాలతో మధ్యలో చదువు ఆపేసినవారు మళ్లీ చదువుకునేందుకు ఓపెన్ స్కూల్‌తో సాధ్యమన్నారు. ఓపెన్‌స్కూల్‌తో ఉన్నత విద్యను అందుకోవచ్చన్నారు. ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్లు రెగ్యులర్ సర్టి ఫికెట్లలతో సమానంగా పనిచేస్తుందన్నారు. ఓపెన్ స్కూల్ విషయాన్ని, వివరాలను జిల్లా అధికారులు విసృతంగా ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 6210 మంది అడ్మిషన్లు పొందినట్లు గుర్తు చేశారు. సెప్టెంబర్ 10వ తేదీవరకు ఓపెన్‌స్కూల్‌లో అడ్మిషన్లు పొందవచ్చని, అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, ట్రైయినీ కలెక్టర్, ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ వెంకటస్వామి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**-అధికారులకు కలెక్టర్ క్రాంతి ఆదేశం**

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆగస్టు 15న సంగారెడ్డిలోని పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అయాశాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ పోలీసు గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, స్టేజ్, సిట్టింగ్, పిఎ సిస్టమ్, తాగునీరు, పారిశుధ్యం చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్‌సిసి క్యాడెట్ మార్చ్ ఫాస్ట్ ఏర్పాటు గ్రౌండ్‌లో మెడికల్ టీమ్‌తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులను గుర్తించి ఉత్మ సేవా ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 6 గ్యారంటీ పథకాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే శకటాల ఏర్పాటు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు విధిగా పాటించాలని కలెక్టర్ క్రాంతి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టరులు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజ రాణి, పరిపాలన అధికారి పరమేశ్వర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### రైతులందరికి రుణమాఫీ అందేలా చూడాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజును కలిసిన రైతు రక్షణ సమితి నాయకులు

**నర్సాపూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణ మాఫీ సంతోషకర విషయం అన్నారు. కాగా రెండు విడతలుగా చేసిన రుణమాఫిలో కొందరికి రుణమాఫి అందలేదని ఈ రుణమాఫి అందరికి అందేలా చూడాలని సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు పత్రాల యాదవ్ గౌడు జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమ్మల మైసయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మదర్ కోశాధికారి అంతంగారి వెంకటేశంల ఆధ్వర్యంలో పలువురు నాయకపులు కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వార మాట్లాడత ఇప్పటివరకు ఇచ్చిన రెండు విడతల రుణమాఫిలో సగం మంది రైతులకు రుణమాఫి అందలేదని వారు అన్నారు. ఈ మేరకు మూడో విడత రుణ మాఫి పంపిణిలో అందరికి రుణమాఫి అందించేలా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు విన్నవించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు రక్షణ సమితి నాయకులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పత్రాల యాదవ్ గౌడు, జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమల్ల మైసయ్య యాదవ్‌లతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మదర్, కోశాధికారి అంతం గారి వెంకటేశం, రైతులు తదితరలు పాల్గొన్నారు.

### కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసిన తెలంగాణ రైతు సంరక్షణ సమితి నాయకులు

**వెల్దుర్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను సోమవారం తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా కమిటీ తరపున జిల్లా అధ్యక్షులు యాదాగౌడ్, గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి షేక్ మదర్, కోశాధికారి వెంకటేశంలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రుణమాఫీలో భాగంగా ఇప్పటివరకు రైతులకు విడుదలైన రెండు విడతల్లో జిల్లాలో సగం మంది రైతులే లబ్ధి పొదడం జరిగిందని, వచ్చే మూడో విడతలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వచ్చేలా చూడాలని కలెక్టర్‌ను కోరడం జరిగింది. అలాగే మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఎస్ఐ రాజును తెలంగాణ రైతు సంరక్షణ సమితి గౌవర అధ్యక్షులు మైసయ్య యాదవ్, కోశాధికారి వెంకటేశంలు శాలువాతో సన్మానించారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న తెలంగాణ రైతు సంరక్షణ సమితి నాయకులు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

-కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ సునీత



కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ జి.సునీతను సత్కరిస్తున్న ఎఐటియుసి హైదరాబాద్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరసింహ, కమతం యాదగిరి తదితరులు

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారాన్ని అందిస్తానని కార్మిక శాఖ జంటనగరాల జాయింట్ కమిషనర్ జి.సునీత అన్నారు. సోమవారం ఎఐటియుసి హైదరాబాద్ నగర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం.నరసింహ, కమతం యాదగిరి, వర్కింగ్‌ప్రెసిడెంట్ పి.వెంకయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్ బృందం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జెసిఎల్‌ను కలిసి అభినందించారు. జంటనగరాల్లో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను నిత్యం దృష్టిసారించి కార్మికులకు మేలు చేసేవిధంగా కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో అనేక రంగాల్లో విస్తరించి ఉన్నటువంటి సమస్యలను నిత్యం అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తిచేశారు. ఇందుకు ఎఐటియుసి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు.

## గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్

-నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ అని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.పద్మజ అన్నారు. సోమవారం గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్.రంగనాథన్ జయంతి కార్యక్రమం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. గ్రంథాలయ ఉద్యమంలో అనేకమంది పాలపంచుకున్నారని అన్నారు. ఆయన జయంతి రోజున జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకోవడం విశేషమని అన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-1 గ్రంథపాలకురాలు సుబ్బలక్ష్మి, సంస్థ కార్యాలయం, సాంకేతిక, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

## తార్నాకలో బిజెపి తిరంగా బైక్ ర్యాలీ



తార్నాకలో తిరంగ యాత్ర బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న మేకల సారంగపాణి

**తార్నాక, ఆగస్టు 12 ప్రభాతవార్త:** బిజేపీ హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో తార్నాకలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్పొరేటర్‌లు సుప్రియ గౌడ్, సుచిత్ర, దీపికా, కంటెస్టెడ్ కార్పొరేటర్‌లు మేకల కీర్తి హర్ష కిరణ్, శారదా మల్లేష్, మేకల సుజాత, అనూష, సరోజ, లక్ష్మిదిలారి, యాదమ్మ, దీపికా ముదిరాజ్, రాజు, రాము వర్మ, వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ప్రకాష్ గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో ప్రతిభకనబర్చడం అభినందనీయం : తలసాని



అథ్లెటిక్స్ లో మెడల్ సాధించిన ఏఎస్ఐ శ్యామలను అభినందిస్తున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త:** విధి నిర్వాహనతో పాటు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న మెడల్స్ సాధించడం అభినందనీయమని మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సైఫాబాద్‌లో ట్రాఫిక్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్యామల గత నెల 12,24 తేదీల్లో అమెరికాలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో భారత్ తరుపున శ్యామల బ్రాంజ్ మెడల్‌ను గెలుచుకుంది. సోమవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తాను అథ్లెటిక్స్ లో గెలుచుకున్న బ్రాంజ్ మెడల్‌ను సాధించుకున్నానని వివరించగా శ్యామలను అభినందించారు.

## రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గాల అభ్యున్నతికి కృషి

-తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి శ్రీనివాస్



తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన వారి అభ్యున్నతి కోసం తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలంగాణ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ అన్నారు. సోమవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బ్రాహ్మణులకు చేస్తున్న సేవలకు గుర్తింపుగా వక్కలంక శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర నిర్వాహక అధ్యక్షుడు మోతుకూరి రామేశ్వరరావు, గౌరవ సలహాదారు బోరుబట్ల హనుమంతచారి, ప్రధాన కార్యదర్శి గాడిచేర్ల నాగేశ్వర సిద్దాంతి, కోశాధికారి సముద్రాల విజయసారధి, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, క్రమశిక్షణా కమిటీ చైర్మన్ నిమిలికొండ కిరణ్ తదితరులు సత్కరించిన వారిలో ఉన్నారు. పేద బ్రాహ్మణులకు అండగా ఉంటూ వారికి తోడ్పాటును అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో సమాఖ్య గ్రేటర్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్, వంశీ, శశిధర్, మహిళా ప్రతినిధులు కల్పవల్లి, లోకవాణిశ్రీ, జయతులసి, అనీల్, భాస్కరమూర్తి, రఘునందన్, విజయలక్ష్మి , జయప్రకాశ్, స్వరూప్‌రాజ్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## బోయిన్ చెరువు పనులను వెంటనే ప్రారంభించాలి : ఎమ్మెల్యే మాధవరం



బోయిన్‌చెరువు పనులను పరిశీలిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

**బేగంపేట ఆగస్టు 12,ప్రభాతవార్త**

పెండింగ్ లో నిల్చిపోయిన బోయిన్ చెరువు పనులను సత్వరమే ప్రారంభించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్‌బోయిన్ పల్లి లో సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులతో కల్సి బోయిన్ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధి చేసిన బోయిన్ చెరువు పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంతో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని,జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్‌కు ఫిర్యాదు చేసామన్నారు. ఫిర్యాదు మేరకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమీషనర్ అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను అధికారులతో చర్చించి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రాబోయే బతుకమ్మ,దసరా పండుగలను మరియూ వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని చెరువు పనులను ముమ్మరం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్,నరేంద్రగౌడ్, మక్కల నర్సింగ్‌రావు. ఇజాజ్,హరినాధ్ పాల్గొన్నారు.

## రాష్ట్రపతి కార్యాలయం నుండి ఆకర్షణకు ఆహ్వానం

**సంజీవరెడ్డి నగర్, ఆగస్ట్12, ప్రభాతవార్త**

భారత రాష్ట్రపతి కార్యాలయం నుండి సతన్‌నగర్ లోధా అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న కేరళకు చెందిన సతీష్ కుమార్తె ఆకర్షణకు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆహ్వానం అందిందని సతీష్ తెలిపారు. ఈ అవకాశాన్ని పొందినందుకు వారు చాలా గర్వంగా సంతోషఃగా ఎంతో ఉత్సాహంగా ఉన్నామని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆకర్షణ కూడా హర్ ఎక్సలెన్సీ, ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మతో కలిసి భోజనం చేసే ప్రత్యేక గౌరవాన్ని పొందుతుందని తెలిపారు. భారతదేశం అంతటా ఎంపిక చేయబడిన 23మంది వ్యక్తులలో ఆకర్షణ ఎంపికైందని తెలిపారు.

## ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ 50వ వ్యవస్థాపక దినోత్సవం

**నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ తన 50వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అనేక అకడమిక్, నాన్ అకడమిక్ సెషన్స్‌తో ఘనంగా నిర్వహించుకొన్నట్లు చాప్టర్ ఛైర్మన్ సిఎస్ గామిని లక్ష్మినారాయణ గుప్తా తెలిపారు. ఇందులో భాగంగా కెరీర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, విద్యార్థుల కోసం పారిశ్రామిక సందర్శన, ఆరోగ్య శిబిరంలతోపాటు ఇన్‌స్టిట్యూట్ సభ్యులు, విద్యార్థులు ఆగస్టు 1 నుండి 15వ తేదీవరకు 15రోజులపాటు రక్తదాన శిబిరం చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే కరో వర్సెస్ కంపెనీల చట్టం 2013 అనే అంశంపై అకడమిక్ సెషన్‌ను రెండు విభాగాలుగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదాయపు పన్నుశాఖ కమిషనర్ జీవన్‌లాల్ లావిడియా మాట్లాడుతూ స్థూలస్థాయిలో పరిశ్రమలో కంపెనీ సెక్రటరీలు పోషించిన పాత్రను తెలుపుతూ కంపెనీ సెక్రటరీలు కార్పొరేట్ గవర్నెన్స్ వ్యవహారాలు, కార్పొరేట్ వ్యూహాలలో నిపుణులు వారి పాత్రను విశదీకరించారు. ఈ వేడుకల్లో ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి.పట్నాయక్, ఐసిఎస్ఐ సెంట్రల్ కౌన్సిల్ సిఎస్ రాజవో లు వెంకటరామన్, ఐసిఎస్ఐ-ఎస్ఐఆర్‌సి కార్యదర్శి సిఎస్ మహదేవ్ తిరునగరి, చాప్టర్ కార్యదర్శి సిఎస్ శిల్పాబంగ్, టి.లలితాదేవి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. చివరిగా ఛైర్మన్‌లు, కార్యదర్శులు, వృత్తిలోని సీనియర్ సభ్యులు, మాజీ నాయకులను ఘనంగా సన్మానించారు.

# హత్య కేసుల్లో పరారీలో ఉన్న నిందితుడు అరెస్టు



విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ వెంకటరమణ

**సంజీవ్‌రెడ్డి నగర్, ఆగస్టు 12, ప్రభాతవార్త**

హత్యకు గురై మరణించిన నీలి వెంకట రమణ కేసు గురించి సోమవారం ఎస్సార్‌నగర్ ఏసీపీ వెంకటరమణ ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీర్‌పేట్ లోని బల్కంపేట రోడ్డు వైపు హనుమయోగ లక్ష్మీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి బాలుర వసతి గృహం రెండవ అంతస్తులో రూమ్ నెంబర్ 10లో హాస్టల్‌లో ఉంటున్నటువంటి నీలి వెంకటరమణ (38) రవీంద్ర భారతి పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. గత నెల 27వ తారీఖున దాదాపు 11గంటల సమయంలో హత్యకు గురైన వెంకటరమణ అతని రూమ్మేట్స్ కలిసి భోజనం చేశారని అనంతరం వారి బెడ్లపై వారు పడుకొని నిద్రిసునతన్న సమయంలో మద్యం తాగి వచ్చినటువంటి కింజంగి గణేష్(27) తలుపు వేసుకుని పడుకొని ఉన్న వెంకటరమణను లేచి డోర్ తీయమని కాలుతో డోర్‌ను తన్నుతూ శబ్ధాలు చేస్తూ డోర్ కోరడం, తాగి ఎందుకు వస్తున్నావ్ అని గణేష్‌ను అడిగినందుకు ప్రణాళిక ప్రకారమే హత్య చేయడానికి పూనుకున్నట్లు తెలిపారు. ప్లాన్‌లో భాగంగానే చాకుతో పొడిచి హత్య చేసి, గణేష్ వేరే రాష్ట్రానికి వెళ్లిపోయి, అక్కడ ఉండటానికి ఎక్కడ కుదరకపోవడంతో మళ్లీ తిరిగి హైదరాబాద్ వచ్చాడు. ఈ క్రమంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఈ జంగయ్య, ఎస్సార్‌నగర్ పోలీసు బృందం సంయుక్తంగా సోమవారం కూకట్‌పల్లి జంక్షన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఇ.జంగయ్య, ఎస్సార్ నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మహిళా వైద్యురాలిని హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

కోల్‌కత్తాలో మెడికల్ కళాశాలలో మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన నేరగాళ్ళను కఠినంగా శిక్షించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ లక్ష నాయుడు డిమాండ్ చేశారు. మనం ఏలాంటి సమాజంలో ఉన్నాం ?, విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్యురాలిని కిరాతకంగా హతమార్చిన సంఘటన మానవ సమాజానికి సిగ్గు చేటని, ఇంతటి ఘోరానికి పాల్పడిన నేరగాళ్ళను కఠినంగా శిక్షించకపోతే సమాజానికి చట్టాలపైన ప్రభుత్వాలపైన నమ్మకం ఉండదని, కిరాతకులు పెరిగిపోతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి కంప్యూటర్ యుగంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయో డాక్టర్లు ప్రశ్నించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. పని ప్రదేశాల్లో పటిష్టమైన భద్రత లేకపోవడమే కారణమా? లేక సరైన విద్యా లేకపోవడం వల్ల పిల్లల మనస్తత్వం యొక్క సరికాని అభివృద్ధి లేదా సహచరుడు మానవుని పట్ల సానుభూతి లేకపోవడమా ? లేదా విస్తారమైన సామాజిక ప్రతికూల ఆలోచనా ప్రభావం ? ఇక్కడ ఎవరిని నిందించాలని లక్ష నాయుడు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రభుత్వ సహకారంతో ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా అన్ని చట్టాలను పూర్తి చేసి మహిళా వైద్యురాలికి న్యాయం చేయాలని, ఆమె కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలను కాపాడే వైద్యులకే భద్రత లేకపోతే మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు.

ఈ విషయంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుని మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో హెచ్‌ఐవి కేసులలో యువతే అధికం

-రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి



ప్రసంగిస్తున్న రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో హెచ్‌ఐవి కేసులలో యువత అధికంగా ఉన్నారని, ఇది మంచి దికాదని రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి ఆందోళన వ్యక్తం చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన అనంతరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. యువత పెడదారిన పడకుండా మంచి ఆరోగ్యవంతమైనటువంటి అలవాటును కలిగి ఉండి హెచ్‌ఐవిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఐఏసి వి.రవి కుమార్, జాయింట్ డైరెక్టర్‌లు చంద్రారెడ్డి, వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని కళాశాల డైరెక్టర్ రాజేష్‌కుంద్ర, ప్రిన్సిపాల్ శేఖర్, సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జె.డి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై సంవత్సరాల తరువాత సిసి రోడ్డుకు మోక్షం

**నాచారం, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

సుమారు 30 సంవత్సరాల తరువాత నాచారం వార్డు కార్యాలయం నుంచి కల్లు కంపోండ్ వరకు తిరిగి తార్నాక బార్డర్ రోడ్డు వరకు ఎట్టకేలకు సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తీసుకున్న ప్రత్యేక చొరవతో రూ. 65 లక్షల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సీసీ రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, భూపాల్ రెడ్డి, విఠల్ యాదవ్, టేకుపల్లి రమణా రెడ్డి, రాంచందర్, గణేష్, కట్ట బచ్చన్న గౌడ్, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రాణాలను తీస్తున్న కుక్కలను నియంత్రించాలి

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

వీధికుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో, నగరంలో కుక్కల దాడులతో అనేక మంది ఆసుపత్రుల పాలవుతున్నారని గుర్తు చేశారు. పిసి కందులను వీధి కుక్కలు చీల్చి ప్రాణాలను తీసిన సంఘటనలు కళ్ళముందే జరుగుతున్న పాలకులు పట్టించుకోకపోవడం ఏలా ? అని ఆయన ప్రశ్నించారు. వీధి కుక్కల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆసుపత్రులలో బాధితులకు అవసరమైన మందుల అందుబాటులో ఉంచాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## మహాత్మ నగర్‌లో ఘనంగా మహంకాళి వార్షికోత్సవ వేడుకలు

**కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 6వ వార్డు మహాత్మ నగర్‌లోని శ్రీ మహంకాళి ఆలయ 16 వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాద్రి, ప్రేమ్ ముదిరాజ్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

### పలహార బండి ఊరేగింపులో కాంగ్రెస్ నేతలు



కంటోన్మెంట్,ఆగస్టు 12 ప్రభాతవార్త: బోనాల వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి లోహియ నగర్ శివ, మహేశ్, సాగర్, రాము, వేణు, కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రబోయిన బద్రినాథ్ యాదవ్, ఆర్.డి. నాగేశ్ యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** యువత ఆరోగ్యంగా ఉంటూ మంచిఅలవాట్లను కలిగి ఉండి హెచ్‌ఐవిని నిర్మూలించాలని తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్‌నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.హైమావతి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ కళాశాల నుంచి సుందరయ్య విజ్ఞానకేంద్రం వరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2,3 విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని హైమావతి ప్రారంభించి ప్రసంగించారు. సంస్థ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ పినపాటి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ జెండా ఆవిష్కరించి ప్రారంభించి ప్రసంగించారు. కళాశాల డైరెక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్, ఎన్.కుమారస్వామి, మహిళావిభాగం ప్రతినిధి ఎన్.స్వప్న, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పును రీకాల్ చేయాలి



అభివాదం చేస్తున్న మాల సంక్షేమ సంఘం నాయకులు

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రీకాల్ చేయాలని మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను మార్పులు చేయకుండా రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ పొందుపరిచి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రతి సందర్భంలో రాజ్యాంగాన్ని చేతుల్లో పెట్టుకుని తిరుగుతున్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తూట్లు పొడిచే విధంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పుపై వెంటనే తన వైఖరిని స్పష్టం చేయాలని, అలాగే అన్ని రాజకీయ పార్టీలు కూడా తమ వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌ల వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 21న జరిగే 'భారత్ బంద్'కు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ బంద్‌లో ఎస్సీ, ఎస్టీ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌ల పట్ల పూర్తి చిత్తశుద్ధితో రాజ్యాంగ బద్ధంగా నడుస్తామని ప్రకటిస్తున్న మోదీ రాజాంగానికి వ్యతిరేకంగా వచ్చిన ఈ సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయులు రావుల విజయ్‌కుమార్, సి.హెచ్.ఆంజనేయులు, దాసరి విశాల్, కె.లావణ్య,ఎం.వేణుగోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి



సునీతకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎఐటియుసి నేతలు

**సైఫాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జంటనగరాల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం దృష్టి సారించి కార్మికులకు మేలు చేయాలని హైదరాబాద్ జంటనగరాల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు నూతనంగా నియమితులైన జి.సునీతకు ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం నగర అధ్యక్షుడు ఎం.నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి కార్మిక శాఖ కార్యాలయంలో ఆమెను కలిసి బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఆమెకు వివరించారు. రాబోయే రోజుల్లో ఆనేక రంగాల్లో విస్తరించి ఉన్నటువంటి సమస్యలను నిత్యం అధ్యయనం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ఇందుకు ఎఐటియుసి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నూతనంగా నియమితులైనందున కార్మిక వర్గ సమస్యలపై చర్చించి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఆమెను కలిసిన వారిలో ఎఐటియుసి నాయకులు పి.వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్ తదితరులు ఉన్నారు.

## మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ తండ్రి కన్నుమూత

-మృతదేహానికి కెటిఆర్ నివాళులు



నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, చిత్రంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు

**చిక్కడపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ తండ్రి జస్టిస్ బండశ్రీహరి సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బిఎస్.ప్రసాద్ ఇంటికి వెళ్లారు. బండ శ్రీహరి పార్థివదేహానికి కెటిఆర్ నివాళులు అర్పించి బిఎస్.ప్రసాద్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బండ శ్రీహరి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. కెటిఆర్ వెంట ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, పార్టీ రాష్ట్ర నాయకుడు ఎంఎన్.శ్రీనివాస్‌రావు, బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, యువనేత ముఠాజైసింహ, మీడియా ఇంచార్జ్‌ముచ్చకుర్తిప్రభాకర్, పలువురు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర హైకోర్టుకు చెందిన పలువురు పూర్వ న్యాయమూర్తులు, న్యాయవాదుల, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు బండ శ్రీహరి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



బంజారాహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## అంగన్‌వాడీ కేంద్రాలకు సహకారం



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు దాతల సహకారం అభినందనీయమని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు సిద్ధిరాల సంతోష్ సహకారంతో వాటర్ బబుల్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన వాటిని సమకూర్చడం అభినందనీయం అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ....నవ యువ యూత్ క్లబ్ అంగన్‌వాడీ కేంద్రాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని మౌలిక వసతులు కల్పిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీ అభివృద్ధి తోడ్పాడుతున్నారని వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారుఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కనకవ్వ, అనిత, మాధవి, సుజాత, స్వప్న, సంగీతలు, పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యాలయంలో గ్రంథ పాలకుల దినోత్సవం



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం,నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్‌లో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం-2024ను సోమవారం ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డా.ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. యూనివర్సిటీ లైబ్రేరియన్ డా.ఎన్.పి రవి కుమార్, రంగనాథన్ గ్రాంధాలయం యొక్క ఉపయోగం,దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ,కెఎంసిలో పనిచేస్తున్న టెక్నికల్ స్టాఫ్,రిసెర్చ్ స్కాలర్స్,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డా.రంగనాథన్‌కు ఘన నివాళి అర్పించారు. పద్మ శ్రీ డా.రంగనాథన్ గ్రంధాలయ సేవలకు గుర్తింపు తెచ్చారు. రంగనాథన్ గ్రంథాయ సేవలక చేసిన కృషిని పురస్కరించుకొని ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం లైబ్రేరియన్ డే ని జరుపుకుంటున్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పుల్ ఇన్‌చార్జ్ యూనివర్సిటీ లైబ్రరియన్ డా.ఎన్.పి రవి కుమార్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ పద్మశ్రీ డా.రంగనాథన్ గ్రంధాలయ సేవల గురించి యూనివర్సిటీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ టెక్నికల్ అసిస్టెంట్ డి.వి సత్యనారాయణ, సూపరిడెంట్ సుధాకర్,రాము,ఆంజనేయులు,పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో వన మహోత్సవం



**అత్తాపూర్ ఆగస్టు12,ప్రభాతవార్త :** పచ్చదనం పెంపొదించే ఉద్దేశ్యంతో వరి పరిశోధన సంస్థ,నేల ఆరోగ్య యాజమాన్య సంస్థ రాజేంద్రనగర్ వారి ఆధ్యర్యంలో వ్యవసాయ కళాశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు పరిశోధన సంస్థలలో పనిచేసే శాస్త్రవేత్తలు నాన్ టిచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ...రాబోయే తరాలకు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.మాధవి,ఎన్ఆర్‌జి ప్రధాన శాస్త్రవే డా.వర్మ ,వరి పరిశోదన సంస్థ శాస్త్రవేత్తలు డా.క్రిష్ణ, చంద్రమోహన్,పవన్ చంద్రారెడ్డి,సుకృత్ కుమార్,కిరణ్ బాబు,నాన్‌టిచింగ్ సిబ్బంది రాజు,నర్సింగ్ రావు,యాదయ్య, రమేష్,జహింగీర్,అంజన్,విద్యార్థులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ కళారూపాలను సుసంపన్నం చేసుకోవాలి

-కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత అభినవ సత్యభామ కళాకృష్ణ

**నాంపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** భారతీయ శాస్త్రీయ కళలు, కళారూపాలు భారతజాతి వారసత్వ సంపదని, వాటిని సుసంపన్నం చేసుకోవడంతోపాటు ఆయా కళాకారులను ప్రోత్సహించాలని ప్రఖ్యాత నాట్యగురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత అభినవ సత్యభామ డా. కళాకృష్ణ, అభినవ మాతాంగి పద్మశ్రీ డి.ఉమామహేశ్వరి దంపతులు అన్నారు. నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీరాధిక మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, యువకళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో నెలానెలా నిర్వహిస్తున్న కళారాధనను సంస్థ శిష్యబృంద వివిధ అంశాలతో అద్భుత నృత్యప్రదర్శనలు కావించి ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కళాకృష్ణ, ఉమామహేశ్వరిలు, విశిష్ట అతిథులు గురువు అంజుబాబు, లంక లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసాప్రతాలను బహూకరించి నాట్యగురువులను ఘనంగా సన్మానించి ఎంతగానో ప్రశంసించారు. నాట్యరత్న మాడభూషిణి రమణి సిద్ధి ప్రతీనెలా ఈకార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ కళలను, కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని ఆమె కళాసేవను కొనియాడారు.

## కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలలో ఫిర్యాదుల వెల్లువ

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, అర్బన్‌హెల్త్, ఎలక్ట్రికల్ విభాగాలకు ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో మొత్తం 13 ఫిర్యాదులు వివిధ విభాగాల నుండి నమోదుకాగా టౌన్‌ప్లానింగ్‌కు సంబందించి రెండు, ఇంజనీరింగ్ విభాగానికి ఎనమిది, పారిశుద్ద్య విభాగం, విద్యుత్,ఎంటమాలజీ విభాగాలకు ఒక్కో ఫిర్యాదు చొప్పున నమోదైనట్లు ఉపకమిషనర్ వద్దేపల్లి నర్సింహ్మ వెల్లడించారు.

### గాజులరామారం సర్కిల్‌లో...

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గాజులరామారం డివిజన్‌లో వివిధ సమస్యలపై ఎనమిది ఫిర్యాదులు అందినట్లు సర్కిల్ ఉపకమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబందించి ఐదు ఫిర్యాదులు, ఎలక్ట్రిక్ విభాగానికి ఒకటి, టౌన్‌ప్లానింగ్ విభాగానికి రెండు ఫిర్యాదులు అందినట్లు మల్లారెడ్డి వివరించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న కొత్త కంది గ్రామస్థులు

## ఇళ్ల మధ్య కల్లు దుకాణం వద్దు

**కంది, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సరస్వతి శిశుమందిరం విద్యాలయం ఆవరణలో ఇళ్ల మధ్య కల్లు దుకాణం పెట్టవద్దంటూ కొత్తకంది గ్రామస్థులు సోమవారం తహసీల్దార్ విజయలక్ష్మికి ప్రజా వాణి కార్యక్రమంలో వినతి పత్రం అందచేశారు. కొత్తకంది గ్రామస్థులు ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిశుమందిర్ పాఠశాల ప్రధానాచార్యులు పండరయ్య గ్రామస్థులతో కలిసి మాట్లాడుతూ కల్లు దుకాణం ఏర్పాటులో అటు విద్యార్థులు, ఇటు గ్రామస్థులు ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కల్లు దుకాణాన్ని గ్రామ శివారులో ఏర్పాటు చేసుకోవాలని పాఠశాల, ఇండ్ల మధ్యలో కాదన్నారు. గ్రామస్థుల ఆందోళనకు స్పందించి తహసీల్దార్ ఇండ్ల మధ్యలో కల్లు దుకాణాన్ని ఏర్పాటు చేయనీయమని గ్రామస్థులకు హామి చేశారు. కార్యక్రమంలో కంది గ్రామస్థులు జానీ పాషా, శ్రీనివాస్‌రెడ్డి, బాబురావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శివ పంచాక్షరితో మార్మోగిన సిద్దేశ్వర ఆలయం

**కంగ్టి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయంలో శివ పంచాక్షరి నామస్మరణ భజనలతో ఆలయం ప్రాంగణం మార్మోగింది. సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి సతీమణి అనుమపరెడ్డి ఈ పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనుపమరెడ్డికి సంగారెడ్డి విద్యాపీఠం బ్రహ్మశ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆశీర్వదించి సిద్దేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు. కంగ్టికి చెందిన దారం సౌమ్య సంజయ్ ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన మండపంలో సరస్వతీ మాతకు పూజలు చేశారు. మహేశ్వరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో సంగీతం మాస్టర్ భూమేష్ వివిధ రాగంలో ఓం నమః శివాయ పంచాక్షరి భజనలు చేశారు. ఆలయ చైర్మన్ దారం వెంకన్న మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల నుంచి 6వేల మంది భక్తులు పాల్గొని శివనామ స్మరణ పలుకుతూ భజనలు నిర్వహించారు. ఈఓ శివ రుద్రప్ప మాట్లాడుతూ 24 స్వరల రాగాలతో 80 లక్షల ఓం నమ శివాయ నమ జపాన్ని నిర్వహించారు. కంగ్టి గ్రామస్తులు, శివభక్తులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ వద్దంటూ ఆర్‌డిఓకు ఎమ్మెల్యే వినతి



ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** న్యాల్‌కల్ మండల పరిధిలోని డప్పూర్, మల్గి, వడ్డి గ్రామాల శివారులో ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రైతుల సారవంతమైన భూములను తీసుకోవడం తగదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు అన్నారు. ఆయా గ్రామాల శివారులో ఫార్మా కంపెనీ ఏర్పాటు కొరకు రైతుల పట్టా భూములను తీసుకునేందుకు రైతులకు సమాచారం ఇవ్వకుండా అధికారులు సర్వే చేయడం తగదని హెచ్చరించారు. న్యాల్‌కల్ మండలంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయవద్దంటూ సోమవారం ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు రైతులతో కలిసి ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేశారు.

## నారాయణఖేడ్‌లో బిజెపి తిరంగ అభియాన్

**నారాయణఖేడ్ టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం నారాయనఖేడ్ మున్సిపల్‌లో స్వాతంత్ర సమరయోధులు, మహనీయుల విగ్రహాలను పార్టీ నాయకులు శుద్ధిచేసి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు శుద్ది చేసి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, కో-కన్వీనర్ నగేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, నాయకులు వడ్ల సాయందర్ విజయం, జిల్లా అధికార ప్రతినిధి రవికుమార్ ముదిరాజ్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, ఏక్‌నాథ్, బూమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**నర్సాపూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజీరెడ్డి పేర్కొన్నారు. సోమ వారం నాడు నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజీరెడ్డి క్యాంపు కార్యాలయంలో బాధితుడికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ మేరకు వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్యకు సిఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ. 60 వేల చెక్కును బాధితుడు కుమారుడికి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజీరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఉద్యోగులకు ఘన నివాళులు

**అల్లాదుర్గం, ఆగస్టు 12,ప్రభాతవార్త:** మృతిచెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు సోమవారం అల్లాదుర్గంలోని ఎంఆర్‌సిభవనంలో మధ్యాహ్న భోజనం సమయంలో ఉద్యోగులు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కరువైందని, తక్కువ వేతనాలు ఇవ్వడంతో పని భారం అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం పనిభారాన్ని మోయలేక అనేక మంది ఉద్యోగులు గుండెపోటులో కానరాని లోకాలకు చేరిపోయినట్లు గుర్తు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. బేసిక్‌పే అమలు చేయాలని, ఆరోగ్య భీమా 5లక్షలు, జీవిత భీమా 10లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. మరణించిక ఉద్యోగుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి 10లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలన్నారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే దశల వారిగా తమ నిరసనలు తెలియచేసి సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ బాలరాజు, సీసీఓ పవిత్ర, టిపిఐ శంషొద్దిన్, సిఆర్‌పి వేణు మాధవ్, పిటిఐలు ఈశ్వరయ్య, సత్యంగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మృతుల ఫొటోలకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు

# ఫార్మా కంపెనీకి సారవంతమైన భూములు ఇచ్చేదిలేదు

### రచ్చబండలో ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్



డప్పూర్‌లో బిఆర్ఎస్ రచ్చబండలో పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని డప్పూర్, మల్గి, వడ్డి గ్రామాల శివారులో కంపెనీ ఏర్పాటుకు సారవంతమైన భూములు కేటాయించే ప్రసక్తేలేదని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు ఆయా గ్రామాల పరిధిలో ఫార్మా కంపెనీ ఏర్పాటుకై అధికారులు ప్రభుత్వ, పట్టా భూములను సర్వే చేయడంతో రైతులు ఆందోళనకు గురి కావడంతో రైతులకు మద్దతుగా సోమవారం మండలంలోని డప్పూర్ గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాణిక్‌రావు, చైర్మన్ శివకుమార్‌లు హాజరై రైతులకు మద్దతుగా నిలిచారు. ఫార్మ కంపెనీకి భూములు ఇవ్వమని రైతులు చెబుతున్నా అవేమి పట్టించుకోకుండా అధికారులు రైతలను భయబ్రాంతులకు చేయడం సరికాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. రైతుల విన్నపాలను జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ఎమ్మెల్యే ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ మాజీ చైర్మన్ ఎల్గోయి సుభాష్‌గుప్తా, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు రవికుమార్, జహీరాబాద్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటి మాజీ అధ్యక్షులు నర్సింహగౌడ్, మాజీ ఆత్మ కమిటి డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ శివరాజ్, మాజీ సర్పంచ్ సంగ్రాం పాటిల్ (రాజు పాటిల్), మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీపాతి శివానంద్, నాయకులు రవిగౌడ్, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, ఆయాగ్రామాల రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు మందు గోళీల పంపిణీ

**కంగ్టి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ వారు తలపెట్టిన వృద్ధులకు కీళ్ల, మోకాల నొప్పులతో బాధపడుతున్నవారికి ఒకరోజు కంగ్టి గ్రామ పంచాయతీ యందు ఆయుర్వేద డాక్టరు నారాయణరావు, ఆధ్వర్యంలో మందు గోలీల ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల మేజిస్ట్రేట్ అధికారి విష్ణుసాగర్, ఎంపీడీఓ సత్తయ్య, డాక్టరు నాగారాణిలు పాల్గొని వచ్చిన రోగులకు ఆయుర్వేదిక్ మందుల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు వ్యాయమం చేయాలని, ఉదయం పూట వాకింగ్ చేస్తే ఆరోగ్యానికి ఎంతో మేలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు నాగరాణితో పాటు ఎ.ఎన్ఎంలు కమలతో పాటు పంచాయతీ కార్మికులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థికి ఉజ్వల్‌రెడ్డి చేయూత

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** కోహీర్ మండలంలోని సజ్జాపూర్ గ్రామానికి చెందిన పేద వైద్యవిద్యార్థి బేగరి ప్రవీణ్‌కుమార్‌కు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి సోమవారం రూ. 60 వేల చెక్కును అందచేశారు. ఎంబిబిఎస్ 2వ సంవత్సరంలో విద్యను అందుకునేందుకు ప్రవీణ్ కుమార్ పడుతున్న పాట్లను గ్రహించిన ఉజ్వల్‌రెడ్డి విద్యార్థికి చదువుకునేందుకు ఆర్థిక సహాయం అందచేశారు. ఆర్థిక సహాయం చేసిన ఉజ్వల్‌రెడ్డికి ప్రవీణ్‌కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## ఉసిరికపల్లి గ్రామంలో కంపెనీ వద్దంటూ ధర్నా



కంపెనీ వద్ద ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్థులు

**శివ్వంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉసిరికపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్మించవద్దని గ్రామస్థులు కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో కంపెనీ నిర్మించడం వల్ల కంపెనీ నుంచి వెలువడే కాలుష్యం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడి గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలందరూ భవిష్యత్తులో అనారోగ్యానికి గురవుతారని అన్నారు. అదేవిధంగా కంపెనీ నుండి కాలుష్య జలాలు విడుదల చేయడంతో పంట పొలాలు దెబ్బతిని రైతులు నష్టపోతారని గ్రామస్థులు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫెర్మాక్ బయో ప్రైవేట్‌లిమిటెడ్ కంపెనీ పనులను నిలిపివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. కంపెనీ నిర్మాణ పనులు ఆపకుండా కొనసాగిస్తే పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని గ్రామస్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సిల్వేరి వీరేశం, వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణ సమస్యలు పరిష్కరించాలి

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయాన్ని సిపిఎం నాయకులు ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటి కార్యదర్శి రాంచందర్ మాట్లాడుతూ పేదల కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రోడ్లు, మురుగు కాల్వలు నిర్మించాలని, పట్టణ అభివృద్ధికి 250 కోట్ల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూంలు అర్హులకు కాకుండా అనర్హులకు కేటాయించారని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటి సభ్యులు ఎస్ మహిపాల్ మాట్లాడుతూ సిపిఎం నిర్వహిస్తున్న బస్తీ బాటలోఅనేక కాలనీలో అనేక రకాల సమస్యలు కానవస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. పెన్షన్, రేషన్ కార్డు సమస్యలలు పరిష్కారం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకుల డిమాండ్‌లకు స్పందించిన ఆర్‌డిఓ త్వరలోనే ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, ఐసిడిఎస్ అధికారులతో సమావేశం అయి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఓ హామీతో ఆందోళనను విరమించామన్నారు.



ఆర్‌డిఓకు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ మహేష్‌గుప్త

## ఆలయ నిర్మాణానికి మాజీ జడ్‌పిటిసి విరాళం

**శివ్వంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మండలంలోని టిక్యా దేవమ్మగూడ గ్రామ పంచాయితీ పరిధిలోని తుక్యా తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ ఆయల నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త రూ. 50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం పబ్బా మహేష్‌గుప్తాను సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ రామచంద్రం, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, నాయకులు రాజేందర్‌నాయక్, హోసింగ్ నాయక్, రవినాయక్, రమేష్‌నాయక్, తేజానాయక్ పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**శివ్వంపేట, ఆగస్టు12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నాలుగు బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త ఆర్థిక సహాయం అందజేశారు. శివ్వంపేటకు చెందిన చిప్ప భాగ్యమ్మ ఆకస్మికంగా మృతి చెందినందున, కమ్మరి ముత్యాలు, లస్కర్ కుమార్, నారాయణగారి పుష్పలత అనారోగ్య కారణాల వల్ల బాధపడుతున్నందున విషయం తెలుసుకున్న మాజీ ఎడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త వారి కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచి పద్మా వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గుడ్డగల లక్ష్మీనర్సయ్య, సీనియర్ నాయకులు బాసంపల్లి రామాగౌడ్, మాజీ వార్డు సభ్యులు పోచాగౌడ్, వంజరి కొండల్, పంబాల సంతోష్, పీఎంజీ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

### -మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



కాలనీలలో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** కాలనీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని నరేంద్ర కాలనీలో రహదారులను, పీఎన్ఆర్ కాలనీ, సాయి అంబికా కాలనీలలో పర్యటించి చేపడుతున్న మంచినీటి పైపు లైన్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభిశృద్ధిలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరుఎడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం చంద్రశేఖర్, కౌన్సిలర్ కృష్ణ, అమీన్‌పూర్ మున్సిపల్ ఏఈ ప్రవీణ్, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

### ఉప తహసీల్దార్ శ్రీనివాస్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 12,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉప తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెండు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. చందాపూర్ నుండి మెట్టు సిద్దిరాములుకు చెందిన వ్యవసాయ భూమి పట్టా మార్పు గురించి, సూరారం నుండి గ్యాస్ సబ్సిడి రావాట్లేదని దరఖాస్తులు అందినట్లు ఆయన వెల్లడించారు.

# తపాలా బీమా పాలసీని సద్వినియోగం చేసుకోవాలి

### బిపిఎం నాగయ్య

**నారాయణఖేడ్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** నిత్యం ఉత్తరాల బట్వాడా, చిన్న మొత్తాల పొదుపు ఖాతాలతోనే కుస్తీపట్టే తపాలాశాఖ ప్రజలకు చేయూతగా నిలవాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా బాధిత కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో ఇతర ఘటనల్లో కుటుంబ యజమాని మృతి చెందినపుడు ఆ కుటుంబం రోడ్డున పడుతోంది. తపాల బీమాకు తక్కువ ప్రీమియం చెల్లించి ఎంతో లబ్ధి పొందవచ్చును. ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు (పోస్ట్ ఆఫీస్) పోస్టల్ బీమా ఎల్ఐసీ రూ.10నుంచి 15 లక్షలవరకు యాక్సిడెంటల్ బీమాపాలసీని ప్రతి ఒక్కరుసద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ మండలం రుద్రారం బీపీఎం ఎన్.నాగయ్య అన్నారు. సోమవారం ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. పోస్టల్ ఎల్ఐసీ యాక్సిడెంటల్ బీమా పాలసీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోస్టల్ ప్రమాద బీమలో పురుషులు, స్త్రీలు ఎవరైన సరే 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వరకు ప్రీమియం చెల్లించి బీమా చేసుకునే అవకాశం ఉందన్నారు. సంవత్సరానికి రూ.320 ప్రీమియం చెల్లించి ఏదైన ప్రమాదం జరిగినచో వారికి రూ.5 లక్షలు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా ప్రీమియం చెల్లించడం జరుగుతుందన్నారు. రూ. 520 సంవత్సరానికి ప్రీమియం చెల్లించి అంగవైకల్యం ఏర్పడిన, ఏదైనా యాక్సిడెంట్ జరిగినా, ఇతర అంగ వైకల్యం కలిగిన ప్రీమియం చెల్లించిన వారికి ప్రభుత్వం రూ. 10 లక్షలు చెల్లిస్తుంది. రూ.799, 749, 755 ఒకరిపై ప్రీమియం చెల్లించినట్లయితే ఒక సంవత్సరం వరకు దీని కాలపరిమితి ఉంటుందన్నారు. రూ.799, 755, 749 ప్రీమియం చెల్లించి ప్రమాదవశాత్తు, ఇతర ఏదైనా జరిగితే ప్రభుత్వం వారికి రూ.15 లక్షలు బీమా ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. పోస్టల్ బీమా పథకం భూమి లేని పేదలకు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. యాక్సిడెంటల్ దేత్‌కు కవరేజీకి రూ. రూ. 10. లక్షలు, ప్రమాదవశాత్తు శాశ్వత మొత్తం వైకల్యం కవరేజీ రూ. 10 లక్షలు, ప్రమాదవశాత్తు శాశ్వత పాక్షిక వైకల్యం జరిగితే రూ.10 లక్షలు, ప్రమాదవశాత్తు అంగవైకల్యం, పక్షవాతం జరిగితే రూ. 10 లక్షలు ఐపీపీబీ చెల్లిస్తుందన్నారు. దగ్గరలోని పోస్టాఫీసు కార్యాలయంలో చెల్లించి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు. మిగతా వివరాల కోసం సెల్‌నెం. 9392375242కు సంప్రదించాలని ఆయన అన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

**నారాయణఖేడ్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు రూ.30 వేల విలువగల సౌండ్ సిస్టమ్‌ను ఉచితంగా అందజేశారు. సోమవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కద్పల్ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు వెంకటేష్ యాదవ్ సహకారంతో వారి సోదరుడు రవియాదవ్ పాఠశాలకు సౌండ్‌సిస్టం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మన్మథ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల కోసం దాతలు ఆయా రకాల వస్తువులు సమకూర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కద్పల్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య కోరిక మేరకు వెంకటేష్‌యాదవ్ రూ.30 వేల సౌండ్ సిస్టమ్ అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, వెంకట్‌రావు, రాజశేఖర్, రాజయ్య, చంద్రశేఖర్, బీమ్‌రావు, రాజశేఖర్, లక్ష్మన్‌రావు, గురునాత్, సునంద తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

**నారాయణఖేడ్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) నారాయణఖేడ్‌లో శ్రీమహలక్ష్మి ఆసుపత్రి కరస్‌గుత్తి రోడ్‌లో అవిర సంతాన సాఫల్య కేంద్రం వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ఉచితంగా గర్బిణీలకు ఉచితంగా స్కానింగ్ చేయబడును. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు సెల్‌నెం. 9963104353, 9777755550కి సంప్రదించాలని అన్నారు.

## వెంకట్‌రావు మక్త తండాలో భారీ వర్షం

**కంది, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకట్‌రావు మక్త తండాలో ఆదివారం రాత్రికి భారీ వర్షం కురియడంతో సోమవారం విద్యార్థులు విద్యాలయాలకు వెళ్లేందుకు అవస్థలు పడాల్సి వచ్చింది. తండాలో రాత్రికి కురిసిన భారీ వర్షానికి రోడ్డు కోతకు గురైంది. కోతకు గురైన రోడ్డు గుండా భారీగా నీరు ప్రవహిస్తుండటంతో విద్యార్థులు అటుగా పాఠశాలలకు వెళ్లేందుకు పాట్లు పడుతుండగా తండావాసులు అక్కడికి చేరుకుని విద్యార్థులను చంకలో ఎత్తుకుని రోడ్డును దాటించారు. వర్షం కురిసిన ప్రతిసారి అవస్థలు పడుతున్నా పాలకులకు గాని అధికారులకుగాని రోడ్డు నిర్మిం చాలన్న ఆలోచన రాకపోవడం విస్మయాన్ని కల్గిస్తోందని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంకట్‌రావు మక్త తండాకు రోడ్డు నిర్మించాలని తండా వాసులు వినతి చేస్తున్నారు.

## సిర్గాపూర్ పాఠశాలలో ఓపెన్ అడ్మిషన్‌లు ప్రారంభం

**సిర్గాపూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్‌లో విద్యను అందుకునేందుకు ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగారం శ్రీనివాస్, సహాయక కో-ఆర్డినేటర్ మారుతి పవార్‌లు తెలిపారు. ఆగస్టు 8 నుంచి సెప్టెంబర్ 10వ తారీఖు వరకు నిర్ణీత రుసుముతో, అపరాద రుసుముతో సెప్టెంబరు 11 నుంచి అక్టోబర్ 31వరకు బడి మానేసిన, చదువుకు దూరం అయిన వారు, పదోన్నతుల కొరకు చదువుకునే వారు అడ్మిషన్లు పొందవచ్చన్నారు. ఓపెన్ స్కూల్‌లో చదివిన వారి రెగ్యూలర్‌గా చదివిన వారు ఒకే అర్హత సాధించినట్లుగా ఉంటుందన్నారు. అర్హులైన వారు సకాలంలో అడ్మిషన్లు పొందాలని నాగారాం శ్రీనివాస్, మారుతి పవార్‌లు తెలిపారు. పూర్తి వివరాలకు నాగారం శ్రీనివాస్ (9441787049), మారుతి పవార్ (9177293618)లను సంప్రదించాలన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ మండల కార్యవర్గం

**పుల్కల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడిగా జిల్లా మహేష్‌బాబు (పుల్కల్), ఉపాధ్యక్షులుగా ఎం.రాములు(ఎస్ ఇటిక్యాల్), ప్రధాన కార్యదర్శిగా కలాలి కిషన్‌గౌడ్ (పోచారం), సహాయ కార్యదర్శిగా సుభాష్‌రెడ్డి, మధుమాణిక్, కార్యదర్శిగా తలారి దుర్గయ్య మంతూర్, కార్యవర్గ సభ్యులుగా నర్సింలు, దస్తయ్య, గంగారాం, హోమ్ సింగ్‌లను ఎన్నుకున్నారు.

## నవ వధువుకు పట్టు వస్త్రాల బహూకరణ

నర్సాపూర్, ఆగస్టు 12, ప్రభాతవార్త: ఒక నిరుపేద నవ వధువుకు కవితా మోడల్ స్కూల్ చైర్మెన్ సంఘ సేవకురాలు బిజెపి నాయకురాలు కవితారెడ్డి పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ మేరకు హత్నూర మండల పరిధిలోని బ్రహ్మణగూడ గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు బాలికాడి అనిత శేఖర్ల ప్రథమ పుత్రిక ప్రవల్లిక వివాహం జరుగబోతున్న సందర్భంగా కవిత మోడల్ స్కూల్ చైర్మెన్, సంఘ సేవకురాలు బిజెపి నాయకురాలు కవితారెడ్డి చేదుల మీదుగా నవ వధువు ప్రవల్లికకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గ్రామస్థులు పట్టు వస్త్రాలు బహుకరించినందుకు కవితారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హత్నూర బిజెపి మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడు, నర్సాపూర్ బిజెపి మండల అధ్యక్షులు నీలి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంజీరాలో మునిగి వ్యక్తి మృతి

**పాపన్నపేట, ఆగస్టు 12, ప్రభాతవార్త:** మాతృమూర్తి మృతి చెందడంతో అంత్యక్రియలు, కర్మలు నిర్వహించి ఏడుపాయల ఆలయంలో నిద్రించేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా బుదేరాకు చెందిన చాకలి గోపాల్(42) మాతృమూర్తి తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో అంత్యక్రియలు నిర్వహించి ఆలయ ఆవరణలో నిద్రించేందుకు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయలకు చేరుకున్నాడు. ఆదివారం ఉదయం మంజీర చెక్‌డ్యాంలో స్నానమాచరించేందుకు వెళ్లి ప్రమాదావశాత్తు నీట మునిగి మృతి చెందాడన్నారు. మృతుడి కుమారుడు వివేకానంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని నీటి నుంచి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**శివ్వంపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ మహిపాల్‌రెడ్డి కథనం ప్రకారం... నవాపేటట్ గ్రామానికి రాంపల్లి లత(33) 15 సంవత్సరాల క్రితం రాజిరెడ్డితో వివాహం కాగా ఆమెకు ముగ్గురు సంతానం. ఈ నెల 9వ తేదీన లతతో భర్త రాజిరెడ్డి గొడవపడ్డాడు. అస్వస్థతకు గురైన లతను చికిత్స నిమిత్తం తూప్రాన్‌లోని రాఘవేంద్ర హాస్పిటల్‌కు తరలించారు. అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతున్న లత ఈ నెల 11న ఉదయం 7 గంటలకు మరణించింది. ఆమె మృతిపై మృతురాలి తండ్రి గోవిందాపురం సుభాన్‌రెడ్డి అనుమానం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు.

## గుట్కా లారీ పట్టివేత..

**జహీరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** టాటా లారీ (టిఎస్ 07 యుఎల్ 6886)లో అక్రమంగా తరలిస్తున్న గుట్కాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కర్ణాటకలోని బీదర్ పట్టణం నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న లారీని అల్గోల్ చౌరస్తాలో తనిఖీ చేయగా సాగర్ పాన్ మసాలా, ఎస్ఆర్-1 సెంటెడ్ టొబాకో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. 100 బ్యాగులలో 3,02,400 సాగర్‌పాన్ మసాలా, పౌచెస్, 3,02,400 ఎస్ఆర్-1 సెన్టెడ్ టొబాకో పౌచెస్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న గుట్కాల విలువ 45లక్షలుగా ఉంటుందన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ అశ్రుతాలి (34), బాబూలాల్ (20), కర్ణాటక రాష్ట్రంకు చెందిన జయప్రకాష్‌లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



గుట్కా తరలిస్తున్న లారీని సీజ్ చేసిన పోలీసులు